సంగీత

శృంగారవిజయము.

పండితాభిప్రాయములు.

బ్రహ్మశ్రీ శనగల గోపాల కృష్ణకవి గారిచే రచియింపంబడిన "సంగీత శశాంక విజయము" అను నాటకమును నేను సాంగముగా దిలకించితిని; ఇందలి కథా సంవిధానకము పాత్రౌచిత్యము రసపోషణము వర్ణనాతీతము కవిత్వము శిరీషకుసుమ పేశలము వీరిసహజ పాండిత్యము సహజకవిత్వముచే హృద్యముగా నున్నదనుటకు సందియము లేదు. పండితుఁడైనను ప్రాయనలవిగాని రీతిని వీరి నాటకమును రచించిరి. ఇట్టి వీరి పరిశ్రమను భగవంతుఁడు సార్థకముఁ జేయుఁగాక:

ఇట్లు

ఉభయ భాషా ప్రవీణ

గూడ-సత్యనారాయణ శాస్త్రి

తెలుఁగు పండితులు.

పెదనందిపాడు

బోర్డు హైస్కూలు

ది 2–2–39.

ఈనాటకమునందు వచ్చుపాత్రలు

పురుషులు —

అత్రి మహాముని.

చంద్రుడు.

బృహస్పతి.

ఇంద్రుడు.

నైఋతి.

నారదుడు.

శుక్రుడు.

ఋషపర్వుడు.

శంకరుడు.

బ్రహ్మ.

స్త్రీలు —

తార.

అనసూయ.

కీర్వాణి.

రా.—సందర్భానుసారముగ భటులు మొదలగువారు వచ్చుదురు

ఒక్క మాట.

పాఠక మహాశయులారా !

మన యాంధ్రదేశమునం దనేక నాటకంబులు రచియించిన మహామహు లెందరెందరో గలరు. ప్రదర్శించువా రనేకులు గలరు. కాని ప్రేక్షకుల కమితానందమును ప్రదర్శకుల కనుకూలమును గలిగించునదియె సులభశైలిగా నుండవలెను. నామిత్రులు కొందరు శృంగారవీర కరుణారసప్రధానమగు ఈ నాటకమును రచియింపుమని కోరిన వారి యాశయమును త్రోసిపుచ్చలేకనే యీరూపకము రచియించితి. నా కెక్కువ భాషయందు ప్రావీణ్యత లేకపోయినను నామిత్రులు ప్రోత్సాహమువలననే యీపని గావింప సాహసించితిని. ఇందు లోపము లున్నను ఇది నా ప్రథమప్రయత్న మగుటచేత పండితులు, పాఠకులు. నన్నుమన్నించి మఱింత ప్రోత్సహించగలందులకు వేడుకొనుచున్నాను.

ఈ గ్రంథమునుధన వ్రయప్రయాసలకోర్చి ముద్రింపించిన మహారాజశ్రీ రంగా వెంకటరత్నంగారికి నేనెంతయుం గృతజ్ఞుడను. ఇట్టి మహోపకార మొనరించిన సద్గుణున కాయురారోగ్యభోగభాగ్యంబు లొసంగి కాపాడవలయునని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాడను.

పెదనందిపాడు,
2-2-39.

ఇట్లు రచయిత,
శనగల గోపాలకృష్ణకవి.

సంగీతశశాంకవిజయము.

(ప్రధమాంకము)

1వ రంగము.

(అత్రి—అనసూయ—ప్రవేశము)

అనసూయ—నాథా! ఎంతతపంబొనర్చిన వ్రతంబు లెన్నియొనర్చిన, దానంబులెన్నిగావించిననేమి ఫలము, సంతతి, గలుగదాయె.

తే॥ గీ॥ సంతతినిగల్గు వారలు ♦ సద్గతులకు
బోవుదురటంచు దెల్పగా ♦ బుధులవలన
విన్నవారము భోగంబు ♦ లెన్నియున్న
నిష్ఫలముగాచె మనజన్మ ♦ నిక్కముగను.

అత్రి—ఔనౌను! పరమేష్ఠికి మనపై దయలేదాయె. ఏమిచేయగలము.

అన—దయ లేదననేల మనమావిధాతృని ప్రార్థించినవానికి మనపై కృప గల్గకపోవునా?

అత్రి—అట్లైన గంగోత్రిగోత్రంబునకరిగి తపంబు గావించెదము వెళ్లుదము.

(నిష్క్రమింతురు.)

2-వ రంగము.

(అత్రి—అనసూయలు—గంగోత్రిగోత్రముమీద ప్రవేశము.)

అత్రి—మనోహరి! తపఃసమాధియందుండుట కీ శైలరాజ మనుకూలమైనది.

అన—మనోహరా! ఈ పర్వతారణ్యములను గాంచినతోడ నే నాడెద మానందసాగరోన్మగ్న మగుచున్నయది.

అత్రి—మనలకానందము గలుగుట యబ్బురముగాదు. నిర్జరులంత వారలకే స్వాంతంబున కమితానందంబుఁ జేకూర్చును.

అన — ఎందువలన?

అత్రి—అటు వీక్షింపుము.

సీ॥ కన్నులపండువై ♦ గాన్పించునట్టియీ
కమలాకరంబులఁ ♦ గాంచుము బల
నింబజంబీరక ♦ రంబ రంభాదుల
యాన్నత్యమును గాంచు ♦ మతివనీవు
శుకపికంబులరొదల్ ♦ శ్రోత్రంబులకు విందు
గొల్పుచుండెడుగాంచు ♦ కువలయాక్షి
దట్టమౌపొదలందు ♦ దట్టించి విహరించెడు
హరిణంబులను గాంచు ♦ హరిణనేత్రి
తే॥ గీ। ఇట్టిశృంగార వనభూమి ♦ మెట్టినంత
అమరులకె సౌఖ్యమెంతయో ♦ నావహిల్లు
మనకు సంతోష మొనగూర్చు ♦ టనగనెంత
సుఖనివాసంబు మనకిది ♦ సుదతిమిగుల.

ఈ శృంగారవనంబునందు గన్పడు నున్నతంబగు శైలరాజంబును గనుగొంటివా.

తే॥ గీ॥ అంబరమునకు శైలాగ్రి ♦ మంటియుండె
అందు ప్రవహించు సెలయేర్లయందు గల్గు
ధ్వనులనాలించి ♦ మేఘాలధ్వనులటంచు
చేరి కేకులు నృత్యముల్ ♦ జేయుచుండె!
మహోన్నతంబై సౌఖ్యసమృద్ధంబై యొప్పు ఈనగంగో త్రిగోత్రి;

బున విధాతృనిగూర్చి కడునిష్ఠజూని తపంబొనర్చెదము.

అన—అటులనే గావించెదము.

అత్రి, అనసూయలు—(చేతులు ముకుళించి) శతానందా! పితామహా! మామనస్సంకల్పం బీడేర్పుము.

తే॥గీ॥ జగతిగన్పడు స్థావర ♦ జంగమాదు
లెల్లమీసృష్టిగాదె మీ ♦ యుల్లమునను
కరుణదళి కొత్తవాంఛిత ♦ వరములిమ్ము
ప్రస్తుతింతుము పరమేష్ఠి! ♦ సుస్థిరముగ.

అత్రి—వాణీమనోహరా! మావాంఛితార్థము లొసంగ నీవేకర్తవు.

తే॥గీ॥ పుత్రవంతులకే స్వర్గ ♦ భోగములును
గతులు గల్గును; సంతతి ♦ గలుగదేని
వారిజన్మం బసార్థకం ♦ బౌను మాకు
సంతతి యొసంగు మనములు ♦ సంతసింప.

మహానుభావా సృష్టికర్తా! మాప్రార్థన లాలకించి అభిమతంబు లొసగరాదా. మాపైకృపలేదా? మాంపాహి మాంపాహి

(బ్రహ్మ ప్రత్యక్షమగును.)

అత్రి—మహానుభావా! పరమేష్ఠీ! మీదర్శన ప్రాప్తివలన కడుంగడు ధన్యులమైతిమి.

అన—దేవాతిదేవా! చతురాననా! తమ సంపూర్ణకృపాకటాక్షవీక్షణంబున మాజన్మలు ధన్యత్వంబునొందె.

బ్రహ్మ — మీమనోభీష్టం బెయ్యదియో దెల్పుడు.

అత్రి — అయ్యా! పుత్రపుత్రికా సంతానరహితులము-ఇహాపరములకు వెలియైతిమి.

అన — మేము సంతానరహితులమగుటచే సత్సంతానంబుగల్గు నట్లను గ్రహింపుడు.

బ్రహ్మ — మునిదంపతులారా! సద్గుణ శౌర్య విరాజితుండగు నొక్కసుపుత్రుండు నాయంశంబున మీగర్భంబున నుదయించుగాక.

(బ్రహ్మ అంతర్ధానంబు నొందును.)

అత్రి — సఖీ! మనయాశ్రమంబున కేగుదమురా:

[నిష్క్రమింతురు.]

(3-వ రంగము)

(అత్రి, అనసూయ, చంద్రుడు — ప్రవేశము)

అత్రి — సఖీ! మనముద్దులపుత్రుడగు చంద్రుని జదివించిన సద్బుద్ధిశాలియగు. విద్య లేకున్న జ్ఞానశూన్యుండగు నెచ్చటి కంపింతుము.

అన — ప్రాణేశ్వరా! మఱొకచోటి కంపించనేల విడచి యుండ నోపము. సకలవిద్యాపారంగతులగు తమరు విద్య చెప్పరాదా

అత్రి — నేజెప్పుట కేమిగాని యొక్కసందేహము —

తే॥ గీ॥ భయమువినయంబులుండవు ♦ భక్తిసున్న
యగును లక్ష్యమునుండదు ♦ తెగువజేసి

శిక్ష సేతుమటన్నను ♦ చేతులాడ
వబల పుత్రునిపై కూర్మి ♦ యధికమగుట.

అన—అట్లయిన నెచ్చటికి బంపించెదరు?

అత్రి— తే॥ గీ॥ సర్వవిద్యావిశారద ♦ సద్గుణుండు
మనల జూచినగారము ♦ మదినిగాంచు
సురగురునియొద్దకిప్పుడు ♦ సుతునిబంప
సర్వవిద్యల నాతండు ♦ జదివివచ్చు.

అన—మంచిది! మంచిది! బాలకులులేరుగాన వారు మనపుత్రునిపై యాదరముంచెదరు.

అత్రి—(చంద్రునివైపున కభిముఖుండై) కుమారా! నీసద్బుద్ధికి దగిన గురుని బడసి చదువుగరచుట యుక్తంబు.

తే॥ గీ॥ పరిమళంబొనగూడిన ♦ పసిడిభాతి
చిత్తరువు ప్రాణవాయువుల్ ♦ జెందురీతి
విద్యగాంచినపురుషుండు ♦ వెలయుకీర్తి
విద్యలేకున్నచో పశు ♦ వేనిజంబు.

చం॥ సురగురుపాలికేగి మది సు ♦ స్థిరతన్ బహుశాస్త్రవిద్యలన్
సరగున నేర్చి నీవ్వతిని సత్కృతులన్ ♦ దనియింపజేసియున్
చిరతరకీర్తి పెంపొదవి శీఘ్రగతిన్ ♦ జనుదెమ్ము పిమ్మటన్
ధరను యశంబుగాంతువికతర్లము ♦ సమ్మతినొంది పుత్రకా.

అత్రి—ప్రియపుత్రా! సురగురుకరుణావడసి యాతని యాజ్ఞను మీరక్క
సకల వేదశాస్త్రార్థకోవిదుండవై సౌఖ్యమునరమ్ము.

చంద్రు—జననీజనకులారా! సెలవొసంగుడు పోయివచ్చెద. (అని నమస్కరించును.)

(అందరు నిష్క్రమింతురు)

సంగీతశశాంకవిజయము.

ద్వితీయాంకము.

1-వ రంగము

[బృహస్పతి, చంద్రుడు—ప్రవేశము]

చంద్రు—ఆచార్యా! వందనము (పాదములపై బడును)

బృహ—చిరాయుష్మంతుడవుగమ్ము బాలకా! నీవీలీల చాలగా దూలి నాకడ కేతెంచితివి. నీ తలిదండ్రులెవ్వ రెయ్యది. కులగోత్రంబు లెవ్వియో। నీనామం బేమందురో దెల్పుము.

చంద్రు—ఆచార్యా!

కం॥ జనకుండ దత్రిమహాముని
జననియు ననసూయయనుచు ♦ జనులందురు నా
జననీ జనకులు మీకడ
ఘనశాస్త్రచయంబు జదువ ♦ గా బంపిరనఘా.
నానామంబు చంద్రుడందురు.

బృహ—(స్వగతము) ఆహా! ఎప్పుడు నిచ్చటికి విచ్చేయుని యత్రి. మహర్షి సుపుత్రుండు వచ్చుట సుదినందు శుభంబు (ప్రకా - శముగా) అబ్బాయీ!

కం॥ మీతల్లికి క్షేమమొకద
మీదండ్రికి సేమమౌనె ♦ మీభ్రాతృలుసం

ప్రీతిసుఖస్థితినుండిరె

చేతోమోదమున తపము ♦ చెలగుచునున్నే.

చంద్ర—సురగురువరా! అందరును సేమమె నన్ను భవత్కుమారుని గా భావించి, వేదశాస్త్ర కోవిదుగావించి, ముజ్జగంబుల మీయశస్సు ప్రసరింపఁజేయుఁడు.

బృహ—మంచిది—

తే॥ గీ॥ అత్రి కనపూయ గర్భము ♦ దవతరింప
నీదుమృదు వాక్యముల్ విన ♦ మోదమలరె
నీవు మచ్ఛిష్యుఁడవైన ♦ నిక్కముగను
చదువు గరపెదనీకెవ్వ ♦ రెదురనంగ

కం॥ సదమల మతివౌనిన్నీ
పదునాలుగు విద్యలందు ♦ ప్రౌఢుని జేతుఁ
విదితంబుగ ముజ్జగముల
బదులెవ్వరు లేరటంచు ♦ బల్కించెదగా.

అత్రికుమారా! మన గృహంబునకు బోవుదమురా—

(స్థలము—అంతఃపురము)

(2 వ రంగము)

(తార, బృహస్పతి, చంద్రుడు—ప్రవేశము.)

బృహ—(తారనుజూచి) ప్రియసఖి! ఈతండెవ్వరో తెలియునా.

తార—ప్రాణేశ్వరా! ఎవ్వరైనది తెలియదు.

బృహ— తే॥ గీ॥ అత్రి యనసూయలకు కూర్మి ♦ పుత్రుడితడు
సకల సద్విజ్జులెల్లను ♦ జదువు కొసగ
తల్లి దండ్రుల యాజ్ఞని ♦ త్తరిని వచ్చె
పంకజాయత నేత్రయీ ♦ బాలకుండు.

ఉ॥ కోమలదేహమును కుసుమ ♦ కోమలియీతని చిత్తవృత్తినీ
వేమరునున్ గ్రహించితగు ♦ వేళకు భోజన మజ్జనాదులన్
ప్రేమవహించి జూడమన ♦ పేరులునిమ్మహిపన్నె కెక్కుడో
సామజ యాననాదరము ♦ చంద్రునిపై కడునుండజూడుమా.

తార— నాథా! నీకన్నను నాకుగల ప్రేమ ఎక్కుడు—

బృహ — కారణంబేమి

తార—దీర్ఘకాలంబునుండియు సుపుత్ర పుత్రికారత్నంబులు లేని
కారణంబున.

బృహ— ఔనౌను. [చంద్రునివైపునకు దిరిగి] బాలకా! పాఠశాలకు
పోవ్రదమురా.

[అందరు నిష్క్రమింతురు.]

[స్థలము—పాఠశాల]

3 వ రంగము.

[బృహస్పతి, చంద్రుడు—ప్రవేశము]

బృహ—(స్వగతము) ఆహా! ఎంద రెందరికో విద్యగరపితిని. ఈశశ
కుని బుద్ధికౌశలత్వ మెవ్వరి యందును గానను.
[ప్రకాశముగా] బాలకా! సర్వసద్విద్యల నభ్యసించితివి.

ఉ॥ సంతసమందునా మదిశ ♦ శాంక! త్వదీయఘనంబు గాంచి నే
పంతము బూని యాపరమ ♦ పావనుడుగ్రుడు సంగరాన నా
వంతయు గెల్వబోకుమన ♦ వాంఛ ఫలించె విరించి కూరిమి
కంతు నధిక్కరించి ప్రతి ♦ కాంతి చలింతు వనమ్ము మిమ్ముగ

బాలకా! ధనుర్వేద మర్మశాస్త్రముల లక్షణ లక్ష్యంబ
కూడ నేర్చి ప్రవీణుండ వైతివి.

చంద్రు—ఇది యంతయు భవత్కృప యోగదా.

(భటుడు—ప్రవేశము)

భటు—సురగురువరా! వందనము.

బృహ—దీర్ఘాయుర్భవభటా! నిర్నిమిత్తంబుగా వచ్చువాడవు కావు.
ణం బెద్దియో తెల్పు.

భటు—సురాచార్యా!

ఆ॥ వె॥ పాకశాసనుండు ♦ పరమ సంప్రీతితో
కరితువు సల్పమనసు ♦ గల్గినదట
మిమ్ము దోడితేగ ♦ మీసముఖమ్మున
కనిపినాడు దేవ ♦ చనగ వలయు.

దేవరవారలు సురగురులౌటంజేసి మీరచ్చట లేనిది కార్యం బుజరుగనేరదు. గాన సునాశీరుండ ధ్వరంబు సేయ సమకట్టి మిమ్ములదోడ్కొని రమ్మన వచ్చితి.

బృహ—కాలోచిత కృత్యంబులు నెరవేర్చుకొని వెనువెంటనే వచ్చెద పొమ్ము.

భటు—స్వామీ! పోయి వచ్చెద.

[నిష్క్రమించును.]

బృహ—[చంద్రునితో] శిష్యా! ఈవృత్తాంతము మీఅమ్మగారితో జెప్పుదమురా.

[నిష్క్రమింతురు]

[స్థలము—అంతఃపురము]

4 వ రంగము

[తార—ప్రవేశము]

తార—[తనలో] ఎన్ని దినంబులనుండి వేచియున్నను సరసిజాక్షినిగూడుటకు సమయంబు దొరకదయ్యె. వాని ముఖలావణ్యము గాంచినంతనే నాకు వానిపై మిక్కుటంబగు ప్రేమ జనించె.

బిడౌజు డిదివర కెన్ని యో మఖంబులాచరించువా డిప్పుడేమియు నెరవేర్పు చున్నట్లు గన్పట్టదు. పాకశాసనుండ ధ్వరంబు గావించినచో సురగురుం డింటనుండక వచ్చుటకరుగు అప్పుడు చంద్రుం డింటియం దొంటరిగానుండును. గాన నా యభీష్టంబప్పు డీడేర్చుకొందు. అంతదనుక నే నీవిరహాతాప మనుభవింపవలసిన దే. (ప్రక్కకుదిరిగి) అదుగో! నానాథు డిప్పుడిటకే వచ్చుచున్నట్లున్నది.

[బృహస్పతి, చంద్రుడు—ప్రవేశము]

బృహ—[తారనుగాంచి] మనోహరీ! ఈవార్త వింటివా?

తార—ఏమిటియావార్త దెల్పుడు.

బృహ—ఏమీలేదు. వియోగదుఃఖసాగరం బెట్లుగడతునో

సీ॥ సురలోకనాథుండు ♦ సుస్థిరహృదయుడై
ఇష్ట కామ్యార్థంబు ♦ లిచ్చుకొరకు
ననన మొక్కటిసల్ప ♦ సమకట్టినాడట
గురువు నేనన్ను దో ♦ డ్కొనుచు వేగ
రమ్మటంచును బంపె ♦ రాజభటుడువచ్చి
వచ్చెదనని చెప్పి ♦ బుచ్చితతని
త్రిభువనంబుల కెల్ల ♦ ప్రభువరుండాతని
శాసనంబును జుల్క ♦ సేయతగదు

తే॥ గీ॥ గాన నేనేగి వేగంబు ♦ గాని వత్తు
డెందమున ఖేదమొందకు ♦ మందగమన
యింటిపనులెల్ల నెరవేర్పు ♦ చుంటివేని
ధనముగొనివత్తు మనమున ♦ వనటదక్క.

కాంతా! వంతనావంతయైనఁబొందకు. పతివ్రతాలక్షణంబు లెఱింగి యే యుందువు. ఐనను గొంత జెప్పెద.

తే॥ గీ॥ ఇంటనాథుండు లేకున్న ♦ నొంటినుండి
కురులునున్నంగ దువ్వంగ ♦ గూడదతివ
వన్నెచిన్నెల వలువలు ♦ వాడఁ దగదు
తిలక మెల్లప్పుడొక్కరీతి ♦ దిద్దవలయు.

ర—జీవితేశ్వరా! నేనెఱుంగని నీతు లెవ్వియు లేవు. [కపటదుఃఖముతో]

తే॥ గీ॥ జీవితేశ్వర! తెల్పెద ♦ చిత్తగింపు
నిన్ను బాసియు నేనొక్క ♦ నిముసమైన
నుండనోపుదె యీయింట ♦ నుండుటెట్లు
వెంటవచ్చెద గైకొని ♦ వేగమునను.

హ—కురంగనేత్రి! నిన్నొంటరిగా నీయింటనుంచి పోనేల? కంటకంబగు నమ్మలికంబున బొగులనేల. నాజంటబాయని ప్రియశిష్యుండగు యీ శశాంకునింట నునిచిపోయెద వంతమాను.

తే॥ గీ॥ పల్లవాధరి గృహకృత్య ♦ భారమెల్ల
బాలుడయ్యును నెరవేర్చ ♦ జాలునిలేదు
నన్నుగాంచినరీతికి ♦ మిన్ననితని
సాకుచుండుము పితరులు ♦ సంతసింప.

తార—(తనలో) ఆహా! నేటికిగదా నాకోర్కె ఫలించె చంద్రునింట నునచి నానాథుండ ధ్వరంబున కేగు. గాన నేనప్పుడు చంద్రుని గూడి నామనోరథం బీడేర్చుకొనెద. అయినను పైకి నాతని ప్రియాణము నాకు దుఃఖదాయకముగా నుండునట్లు నటించెద గాక. (ప్రకాశముగా) మనోహరా! కాననాంతరంబుల బహు దినంబులు కడుతపంబులొనర్చి, కష్టంబులకోర్చి యిరువురమొ క్కచోట సుఖంబుగా నిప్పుడుండ నాపాపపుదైవంబు మన కిరువుర కెడబాపదలచి యీామిషగల్పించెగాబోలు.

తే॥ గీ॥ తిరిగితిమిగాదె కొన్నాళ్లు ♦ తీర్థములకు
సల్పితిమిగాదె కొన్నాళ్లు ♦ సవనదీక్ష
లోర్చితిమిగాదె కొన్నినా ♦ ళ్లోకట ప్రొద్దు
బడలితిమిగాదె కొన్నాళ్ళు ♦ బహుతపముల.

క౦॥ కడునిడుములకును బాల్పడి
బడలితి మదిగాదె ప్రాణ ♦ పదమని మీావెం
బడి ద్రిమ్మరుచుంటినిగద
విడనాడగఁజేసెదైవ♦విధికే మందున్.

ఒక్కనాఁడైనను మీచెలిమి కలిమి సలిపియున్న దాసను గాను జపతపస్వాధ్యాయములతోనే కాలముగడచెను.

తే॥ గీ॥ కటకటా నేను మిముఁబాయ ♦ గల్గితిగద
దైవవిధి బాయనేరికి ♦ తరముగాదు
పాకశాసను కోర్కెయే ♦ పగిదినైన
చక్క పరచంగ వేగంబె చనుడిమీరు.

నేనెంత వంతలన్బొగలినను స్వర్గాధి నాథుని శాసనంబతిక్రమించ బాడిగాదు. అధ్వరంబునకంతరాయంబు వాటిల్లు గాన నేగుడు.

ప్రహ—ఈశశాంకుడు నాకు పరమ ప్రియుడు. కాన వీనిని గూర్చి నీకింతగా చెప్పవలసివచ్చె. ఇంక నీవితని నెట్లుసాకెదవో.

నార—ఈ యతి కుమారుని నీకుమారునిగా భావింపుమని జెప్పితిరి. గాన నేనుకూడా నాకుమారునిగానే తలంచి పోషించెద—

ప్రహ—తడవైన బాగుండదు వెళ్ళివచ్చువాడ.

(అందరు నిష్క్రమింతురు.)

సంగీతశశాంకవిజయము

తృతీయాంకము.

(తార—ప్రవేశము)

1 వ రంగము.

తార—(తనలో) ఔరౌరా! ఆశబోవ తీర్థం బెదురువచ్చునట్లు
నావాంఛ ఫలించె నాకాంతుఁ డధ్వరంబునకేగె.

తే॥ గీ॥ ఒంటరిగఁ జిక్కెఁ జంద్రుండు ♦ నింటియొద్ద
మక్కువలు మీరి మదనుని ♦ మదమడంచ
సమయమెప్పుడు దొరకునో ♦ స్వాంతమునను
వంతనొందఁగ నేటికి ♦ వలనుపడియె.

తార—[తనలో] చంద్రుఁడు గురువన్యుని కొంతదవ్వుల కనుపఁబో
ఇంకను రాఁడయ్యె. ఇంటిలో పరసాన్న పాకశాకంబులు సమక
ర్చితి. [ప్రక్కకు దిరిగి] అదుగో! చంద్రుఁ డిక్కడకే వచ
చున్నాఁడు.

[చంద్రుఁడు—ప్రవేశము]

తార—శశాంకా! ఆచార్యులవారి నంపించివచ్చితివా.

తే॥ గీ॥ అయ్యవారలు గొంత ద ♦ వ్వరిగినారు
వదలిపోలేక సంసార ♦ వాంఛ వదలి
యేగినారలు నన్నిటు ♦ నేలుకొనెదొ
చిక్కితివి నీదు కరమున ♦ చిలుకవలెను.

ప్రొద్దతిక్రమించుచున్నది. నేను వరుసదినంబుగాన,

కం॥ శిరమజ్జనమొనరించెద
నిరువురము యథేచ్ఛనుండ ♦ నిది సమయమహో
సరసుడ యనుమానించకు
సరగునరారమ్ము మనము ♦ సంతసపడగన్.

చంద్రు—హరిహరీ! ఎంతపాపము మీరిట్లు నాతో బల్కతగదు. మీ రిట్టి కఠినోక్తులుబల్కిన నేను వినజాలను. ఇంటనుండువాడను, వెళ్ళువాడను. [అని లేచిపోవును.]

[ఇరువురు నిష్క్రమింతురు.]

స్థలము—ఉద్యానవనము.

[చంద్రుడు—ప్రవేశము]

2-వ రంగము.

చంద్రు—[తనలో] ఔరౌరా! ఈవనవైభవం బేమని బొగడుదును

తే॥ గీ॥ నిం బజంబీరచూతక ♦ దంబవకు ళీ
నాగచంపక కేతకీ ♦ నారికేళ
పనసనారంగ ఖర్జూర ♦ బదరికాముక
భూజముల సొబగింతని ♦ బొగడవశమె.

అల్లిబిల్లిగానల్లిన మల్లెలతలును. వాని సుమంబుల పరిమళంబులును, చల్లని మారుతంబు వీచుటయు, శుకపికంబు లరవంబులును మనంబున కింపొనరజేయుచున్నయవి. అని వనవిహారము జేయదొడంగె.

[తార—ప్రవేశము]

తార—[నలుదిక్కులు పరికించి] పేదపెన్నిధి గాంచురీతి నే దలచిన కార్యము నేటికి నిర్వాహకంబయ్యె. కొంతసేపు నేనీ పొద మాటున డాగి నేనితని చర్యలు గనుగొనియెదగాక.

[పొదమాటున డాగును.]

చంద్రు—ఎవ్వరా చెట్లుమాటున డాగినచిన్నది.

సీ॥ కాంతసౌందర్యంబు ♦ గాంచినతోడ్తోడ
డెందంబు విభ్రాంతి ♦ జెందెనహహ
కన్నులపండువై ♦ గ్రాలెడునెమ్మోము
కాంతులు గ్రమ్మెది ♦ శాంతములకు
రాజీవవదనదౌ ♦ రంగారుబంగారు
మేనుసౌభాగ్యంబు ♦ మించునడచు
మంజులవాణిదౌ ♦ మధ్యంబునభముతో
కదసి హోరాహోరి ♦ గానుబోరు

తే॥ గీ॥ తరుణిగానంబు పు ♦ ల్కుంఠ మరపుజేయు
చూపులెల్లను వటకోటి ♦ జొక్కసేయు
రమణిసోయగమెన్నంగ ♦ బ్రహ్మకైన
చిలువరేనికినైనను వర్ణింప ♦ నలవియగునె.

[తనలో] నేనింతదవ్వులనుండి దాని యొయ్యారము, సౌం
ర్యము బొగడుచున్న నేమిఫలము. దూరంబుననుండు పర్యా

బులు, మనుపుగా గన్పట్టును గావున సమీపించి సవిస్తారం
బెల్లను గనుగొనియెదగాక.

తే॥ గీ॥ తరుణి నీపురమెయ్యది ♦ తల్లిదండ్రు
లెవరు నీనాథుపేరెద్ది ♦ ఎందుకిచట
నొంటరిగ నుంటివౌషతి ♦ జంటబాసి
వౌకారణంబేమి దెల్పుమో ♦ వారిజాక్షి.

చంద్రు— [తనలో] నేను సమీపించినకొలది కనుపింపక పొదల
మాటునకుబోయి డాగుచున్నది. సిగ్గుజనించెగాబోలు. (ప్రకాశ
ముగా) ఓసుందరీ! నీయుందంబు నాడెందంబున కానందంబుగా
వించె నొక్కసారిగన్పడి నాకన్నుల పండువు సేయుము

తార —(తనలో) చంద్రుడు నారూపలావణ్యంబును లెరింగియు నెఱుంగని
వానివలె మోహమగ్నత జెందియున్నవాడు. కాముకుల మనం
బులనేక విధంబులుగా మారుచుండును. ఇన్నిటికి నాపైభ్రాంతి
గల్గియున్నట్లుగన్పట్టెడి (ప్రకాశముగా) ఓరిచంద్రా!

తే॥ గీ॥ ఇంతలో మరచితివి యెంతొ ♦ వింతగాదె
లీల సంతోషవార్థిని ♦ నోలలాడు
సమయమిది గానవచ్చితి ♦ కమలవైరి
జాగుసేయకురతి దెల్పు ♦ వేగరమ్ము.

చంద్రు— ఓహోహో! ఎంతవెఱ్ఱివాడ నేనెంత మూఢుండను. ఈమె
యిచ్చటికి వచ్చునని ఇన్ని శృంగార చేష్టలుగావించునని

మెరుఁగనైతిని. పొదరిండ్ల మాటునడాగి కనుపడని కతంబున నెవ్వరోయని భ్రమించితిని.

హా! పరమేశ్వరా! మత్తుడ! క్రూరచిత్తుడను. మన్మధా! గురుపత్నిపై మరులు గొల్పనేల. మానసమా! గురుభామిని తల్లియని దెలియదా. (ప్రకాశముగా) తల్లీ! తారాదేవి! మీరా? ఎంతపాపంబున కొడిగట్టితిని.

తార — ఏటు ఏటులకుటిల చిత్తంబున మాటలాడుట సహజంబుగా బోలు.

చంద్ర — కం॥ నాకడ నీవిటులుండఁగ
లోకులు సందేహపడరె లోలేక్షణ! యీ

తార — లోకులగని భయపడక, నన్
జేకొనివాంఛితము దీర్పు శీఘ్రములోనన్,

సీ॥ చిన్ననాటను నుండి ♦ చెలిమి నీపైగోరి
యున్నదాననుగదా ♦ యోర్పుగల్గి
యున్నందుకీవేళ ♦ కన్నులకింపుగా
నిర్వురమొకచోట ♦ నుండగల్గె
నుండగల్గుటగదా ♦ నిండువేడుకతోడ
సరస సల్లాపముల్ ♦ సలుపగల్గె
ఇంటనుండెడు పను ♦ లింపుతో నెరవేర్చి
వచ్చితి నీయుండు ♦ నిచ్చగల్గి

గీ॥ దాహ నేటికి మదిలోన ♦ తలపు గల్గి
బయలుపరతును నాకోర్కి ♦ భయమదే?
కంతుకేళికి నాతోడ ♦ గలసిమెలసి
వాంఛితముదీర్పు వేరొక ♦ వాంఛగలదే.

ంద్రు —[స్వగతము] ఔరౌరా! ఎంతమోసము. ఇంతటిపని కవలం బించునటంచెరుగనైతిని. పణతులతో చెలిమిసేయుట. ఫణుల చెలిమికెనయునగు. [ప్రకాశముగా] అమ్మా! నన్నివి ట్లనతగదు. నీవు గృహకృత్యంబులొనర్చుచు నింట నుండవలయునేగాని పరులయెడ శృంగారచేష్టలు చూపతగదు. మగవాలి కిట్టి తలంపులు గలుగకూడదు. సత్కులంబున కపకీర్తి సంభవించును. కాన నీగృహమునకీ వేగుము.

—ఔరా! చంద్రా! కర్ణకఠోరంబగు వాక్యములు వాకృచ్చెద వేమిరా.

తే గీ॥ కుసుమశరుబాధలకు జిక్కి ♦ విసువుజెంది.
వలచివచ్చినకాంతను ♦ వలదటంచు
బలుకువానికిని మాపరం ♦ బులు హుళక్కి
వానిజన్మంబు వృధగాదె ♦ వంజవైరి.

ద్రు —తల్లీ! నన్నివి ట్లనతగదు. నేనంతవాడనుగాను. సత్కులంబున పుట్టినదానవునీవు. సత్కులజాతుండనునేను మన సత్కులంబు లకుహాని దేవలదు. ఈకోర్కి మానుము.

తార — శశాంకా ! ఎన్నిమాటలు నేర్చియుంటివిరా.

ఆ॥ వె॥ పిన్ననాటనుండి ♦ పెంచితి నేటికి
పెద్దవాడవయ్యు ♦ పెడమతంబు
బలుకువాడవంచు ♦ దెలియనైతినిగద
కూర్మిగల్గియేలు ♦ కొనుము వినుము.

తే॥ గీ॥ చతురమతివయ్యు సద్గుణ ♦ శాలివయ్యు
ధరబరోపకారార్థమి ♦ దంశరీర
మనుచుబల్కెడు బుధులవా ♦ క్యములు మరచి
విరహిణీమారణమొనర్ప ♦ వెడలినావె.
ఆత్మహత్యవలన మహాపాతకంబు నిన్ను జెందుసుమా!

చంద్రు—[తనలో] ఈకాంత కంతుబారికిజిక్కి సంతాపించుచు ఎంత జెప్పినను వినునట్లు గాన్పింపదు. కాంత స్వాంతంబు కాంత మరలించెదగాక. [ప్రకాశముగా] గురుపత్నీ !

తే॥ గీ॥ గురుసతివిదన్ను నీవిట్లు ♦ గోరతగదు
పురుషునకు తల్లులేవురు ♦ పుడమియందు
గలరటంచును కోవిదుల్ ♦ బలుకుతెరగు
చానవినలేదె నాతోడ ♦ సరసమేల.

మరియు పతివ్రతలైనవారలకు.

చ॥ కలికదుకోపియై వసతి భాములు ♦ పెట్టెడుబాధనైననున్
మతిచెడివృద్ధుడైన బహుమానముతోడ ♦ కురూపియైనను

సతి మితిలేనిభక్తిఁ గొని సత్కృతులఁ ♦ దనియింప జేసినఁ
అతియశమీధరిత్రిపరమందునఁ బొందును ♦ మోక్షమార్గము.

ఇంట నాథుండులేనియెడ దుంటవిల్కాని బారికి జిక్కి కంటకంబులగు మాటలాడుట కిచ్చటికే తెంచితివా. చాలు— చాలు- వెంటనే ఇంటికేగుము. జంటబాయనిపతుల నతిక్రమించి మెలగుట సతులకు సమంజసముగాదు.

ార—చంద్రా! ఏమిటిది? ఏమనియెదవు.

॥ మగని నతిక్రమించితని మాటికిమాటికి ♦ బల్కెదీవు నె
ల్లగును మగండటన్నమన మందున నేరి ♦ వరించునో యతం
డగును ప్రియుండు వేరొకనియందున ♦ డెందముబోవదయ్యె నీ
దగు సువిలాసముల్ గనినదానను ♦ గావున నిన్ను గోరితిన్.

తే॥ గీ॥ వావివరుసలు వెతుకంగ ♦ వలనుపడునె
ఎచ్చటచ్చటివరుసలు ♦ నచ్చటచటె
కాని వేరొకచోటుల ♦ గలయబోవు
కాన మీవారిచర్యలే ♦ కరువుపెడుదు.

చంద్రా! నీవేదో గొప్పగా చెప్పుకొనెదవు మీవారిగుణగణంబు లెవ్వరెరుంగరు—

సీ॥ గురుపత్ని యౌనంచు ♦ పురుహూతుడెరుగడే
గౌతము గృహిణితో ♦ గలయుటెల్ల

తనపట్టియని భార ♦ తి నిదలంచియునా పె
గలయుట వినమెయా ♦ కమల భవుడు
రాధమేనత్తని ♦ మాధవుడెరుగడే
కంతుపోరున నెట్లు ♦ కలసి మెలనె
అన్నయిల్లాలంచు ♦ నను మానపడక నీ
గురుడు నిర్భయమున ♦ గూడలేదె

తే॥గీ॥ చాలుచాలును మీవారి ♦ చర్యలిట్లు
జరుగుచుండగనవి మూల ♦ మరుగు వెట్టి
నక్కవినయంబు లిటుబల్క ♦ న్యాయమగునె
వారికన్న ఘనుండవె ♦ వారిజాక్షి.

అటువంటి మహామహులకన్న నీవెక్కుడు యశంబార్జించు వాడవ.

తే॥ గీ॥ అపయశస్సున కాటప ♦ త్రైనగాక
సాటిబంధులు వినినింద ♦ సలుపుగాక
కొలులు తగదంచు నాతోడ ♦ జెప్పుగాక
విడువనీపయి భ్రాంతిని ♦ వేయునేల

చంద్రు— (తనలో) అయ్యో! ఈకాంత నేనెంతనీతి బోధించినను పంతంబిసుమంతయైనను వీడదు- పాపపుదైవమా! పలుబాముల బెట్టదలంచితివా నేనేమి సేయుదు.

చ॥ గురుచరణారవిందములు గొల్చిమనంబున మోదమందుచున్
నిరుపమ వేదశాస్త్రములు నేర్చి ప్రవీణుడ నౌదునంచు స
త్వరమున వచ్చినేర్చితిని వాసముకేగెడు పట్టదిట్టతన్
సురగురు డింటలేనితరి జూచినచున్ గవయంగగోరెగా.

హా! పరమేశ్వరా! నాకేతెరువు గాన్పింపదయ్యె. డెందమా! ఈయిందుముఖపై కాంతుజనియింపజేయకుము (ప్రకాశముగా) అమ్మా! నీవిట్లు గోరతగదు.

తార — ఔరా నిశాపతీ! మనంబుని నెంతగానో యోచించి తొలుతటి సుద్దులే బల్కదలంచితివా. నేనమ్మ నౌదునా నీకు? చాలు-చాలు—

ఉ॥ అమ్మయటంచు బల్కెదవు యాయనసూయయెగాక నన్యలో
కొమ్మడితల్లుతోదురెయ హాహావెడనీతులు గుప్పెదౌరలో
నమ్మతమొందిదంచుముఖ సారస వైఖరిగానుపించెశ్రీ
ఘుమ్మున కమ్మవిల్తునిదు ర్మమ్మునరింపు కరమ్మునేస్సునన్.

శశాంకా! మరుమాటవలదు. ఇంటికి వెళ్ళుదము.

[అని కౌగలించ బోవును.]

చంద్రు—అమ్మా! నన్నంటరాకుము. మహాపాతకము.

తార—అమ్మా అనకుము. అమ్మా అనుము. ఏమి చంద్రా! నీపై భ్రాంతిచే ప్రాణములుగ్గపట్టియెంత బ్రతిమాలుకున్నను కనికర మించుకంతయైనను గలుగక పోయెనుగదా ఏమిసేయుదును.

చంద్రు—అమ్మా! ఏమిసేయనక్కరలేదు. నాకుబుద్ధులు జెప్పమని
దను.

తార—ఏమి? నన్నుపహాస్యము జేసెదవా. నీకు బుద్ధులు జెప్పుదానను
నేనా? చెప్పెదను—మీగురువర్యులింటికేతెంచిన తోడనే నీపై
లేనిపోని కొండెంబులెన్నియో జెప్పి నిన్ను శిక్షింప జేయకుం
దునా. అటుపిమ్మట ఆలోచించుకొనెదవుగాక. వెళ్లుదానను.

[తార నిష్క్రమించును.]

చంద్రు—[తనలో] అబ్బా! ఇప్పటి కేదోవిధముగా తప్పించుకొని
యీగండము గడపితిని. ఏమి తప్పించుకొన్నట్లు తార తనభర్త
యగు బృహస్పతులవారు ఇంటికి వచ్చినతోడనే "స్త్రీబుద్ధిః
ప్రళయాంతకమ్" అనునట్లు యేమిచెప్పునో యేమిశిక్ష సేయిం
చునో తెలియదయ్యె. ఇచ్చటనుండి యామెవెళ్ళి కొంతతడ
వయ్యె. నేను వెళ్ళులోపల గురువులవారు వచ్చియేయుందురు,
కాకున్న నామెకోర్కె దీర్పకతప్పదు.
ఎట్లాగైన నే నధోగతిపాలగుట నిజము వెళ్ళువాడను.

[నిష్క్రమించును]

(య జ్ఞ శా ల)

3-వ రంగము.

ఇంద్రుడు, బృహస్పతి—ప్రవేశము.

బృ—పురందరా! నీ వాచరించిన మఖంబు నిర్విఘ్నంబుగా కొన
సాగె

ఆ॥ వె॥ కాంచవలయునంచు ♦ కడుకౌతుకంబున
వచ్చినట్టి భూమి ♦ వరులు మునులు
తమరు పారితోషి ♦ కములియ్యదృప్తులై
చనిరి వారివారి ♦ సదనములకు.

భవదీయాచార్యుల నగుట యందరు వెళ్ళినను దినత్రియంబు లిచ్చటనుండి కొన్ని సద్బుద్ధులు గరపితి. సెలవొసంగిన నేనేగుదు.

ఇంద్రు—నాప్రయత్నం బేమియులేదు. భవదీయ కృపావిశేషంబున నిమ్మఖంబు నెరవేరె. ఈ మందారకుసుమమాలిక ధరింపుడు. ఈ సుభూషణంబులు గైకొనుడు. (అని కంఠంబునకు వైచును.)

బృహ—గురువులపై శిష్యుల కిటువంటి వాత్సల్య ముండుట శ్రేయస్కరమగు నాపై కూర్మియుంచుడు. నేనేగివచ్చెద.

ఇంద్రు—గురువరా! చిరకాలంబును నాపై మీరా శీర్వాద ముంచుడు.

(అందరు నిష్క్రమింతురు.)

బృహస్పతి, తార, చంద్రుడు—ప్రవేశము.

4-వ రంగము.

తార—మనోహరా! వందనము.

బృహ—దీర్ఘసుమంగళీభవ.

చంద్రు—గురువర్యా నమస్కారము.

బృహ—చిరాయుష్మంతుడవుగాత (తారవైపుకుచూచి) మనోహారీ! మహేంద్రుం డొసంగిన కనకమణి, మయూరాదిభూషణంబులును దివ్యాంబరములును గైకొనుము.

తార—ప్రాణేశ్వరా! అమరేంద్రు డాచరించిన యధ్వరంబునకే యంతరాయంబు వాటిల్లక సాంతంబుగా నెరవేరినదికదా.

బృహ—బుద్ధిమంతు లాచరించు పనులకే యంతరాయంబు వాటిల్లదు. నిర్విఘ్నంబుగా కొనసాగె. ఇంట నిన్నొంటరిగావిడచి ముఖంబునకేగినది మొదలు నీపై ధ్యానమరలించిన మరలదయ్యె నచ్చుటకు వీలులేని కారణంబీ వెరుంగుదువుగదా—

తార—అధ్వరాంతమువరకు తమ రచ్చటనే యుండవలయునుగదా. వచ్చుటకెట్లు వలనుపడును. ఎప్పుడిచ్చటికి వత్తురాయని మీ రాకకై వేచియున్నదాన.

బృహ—శిష్యా! అత్రికుమారా.

తే॥ గీ॥ వెనుకపాఠంబులను వల్లె ♦ వేసినావె
భూరిశాస్త్రార్థముల గడి ♦ దీరినావె
అమ్మసెప్పిన పనులయం ♦ దలరినావె
వెలగి మాకీర్తి భువిపైన ♦ నిలపినావె.

చంద్రు—(బిగువవ్వునగి) అప్పుడప్పుడు పఠింపుచుంటి నాచార్యా—

బృహ—(స్వగతము) వీర లొకరిముఖంబులొకరు చూచుకొనుచు చిన్నన వొవ్వలుకుచు ఈతండు సమాధానంబొసంగె. విపరీతం

బెద్దియో జరిగియుండు కొంతతడవు పరికించెద. (ప్రకాశముగా) నిత్యకృత్యంబుల కీవేళ కాల మతిక్రమించుచున్నది. పోయి వచ్చెద. (అని నిష్క్రమించును.)

తార—ప్రియుడా! నేటితో మనకోర్కెలు విఫలీకృతంబు లాయెను గద.

చంద్రు—ఎందువలన.

తార—

మ॥ ముదిపారుండు గృహంబు జేరె మనసం ♦ మోదంబులిం కెట్టులన్
తుదినెగ్గంగలవయ్య నెయ్యమునకున్ ♦ దూరంబుగా జేసె నీ
యుదయాత్మ్యందుమగండు దైనమునకె ♦ యన్యాయమున్ జేసితో
గద నిన్నింతరెపీడగల్గె పటుదుః ♦ ఖాంబోధి నెట్లీదుదుఁ.

మనచర్యలు ఆచార్యులవారు గన్పట్టిరిసుమా?

చంద్రు—ఇంటనుండువరకు జంటబాయు టెందులకు? ఎప్పటియట్ల సుఖంబున నుండుదము.

(నిష్క్రమింతురు)

బృహస్పతి—తార—ప్రవేశము.

5-వ రంగము.

బృహ—ఓసిపాపి!

ఉ॥ పాపపుకృత్యముసలుప ♦ గాల్పడితీవు దురాత్మురాల! నా
శాపపు బారికిఁ నిలువ ♦ జాలవు నిన్నిపు డేమి జేసినన్

పాపము లేదు సాధ్వివని ♦ భావమునందు తలంతు సత్యముఁ
దాపఁగ నేల జెప్పు కదు ♦ దైన్యతనొందిన లాభమున్న దే.

క్రిందుమీఁ దెఱుంగక గావించిన చైవులకు డెందంబున గుందెదవా చాలుచాలు.

చం॥ వినుగవయంగ నాతఁడతి ♦ నిర్భయవృత్తిఁ గడంగి కోరెనో
కనులకు గావరంబెనయ ♦ గాదమి నాతని నీవు గోరితో!
చెనటియదార్థముఁ దెలుపు ♦ చేసిన చైవ్యులదాప నేలనీ
కును వన జారికిన్ దగిన ♦ క్రూరతరంబగు శిక్ష సేయుదుఁ.

తార—మనోహరా! నిర్నిమిత్తంబుగా కలుషంబున కాస్పదంబైతిమన్నింపవలయు—

బృహ—ఎంత తప్పులొనర్చినను మన్నింపవలయునా.

ఉ॥ ఓసి దురాత్మురాలయిపు ♦ డోపికతోడులవంత నొందినఁ
జేసిన దోసముల్ గుదువ ♦ జేయక నూరక పోవుసుమ్ము పెఁ
గాసిల జేయునీముఖము ♦ గాంచిన పాపకలాపమిత్తరిఁ
బాసటవైతగుత్వేడగు ♦ పల్కులు బల్కకు చాలుచాలికఁ!

తార—(క్రిందుచూచుచు) నేనే, కడుక్రూర కృత్యంబులొనర్చినదానా—

సీ॥ ఓమహాశయనే ♦ నేమని దెల్పుదు
తా మెఱుంగని ధర్మ ♦ మేమిగలదు

నిజము బల్కిన నమ్మ ♦ నేరరు నేనేమి
సేయుదు దుష్కీర్తి ♦ వాయుతరమె
పెక్కు తప్పులొనర్చి ♦ పెంపెక్కియుండరే
గౌతమప్రియసతీ ♦ కాంతలెల్ల
వారికన్నను ♦ మిన్న కూరకృత్యంబులు
మేరమీరి యొనర్ప ♦ నేరనైతి

తే॥ గీ॥ తప్పొనర్పని వారలే ♦ ధరణిగలరె
తెలిసి తెలియక నొనరించు ♦ కలుషములను
పతులు సైపగవలెగాని ♦ పట్టు బట్టి
కోపగించిన దక్కునే ♦ కాపురంబు.

తార—కన్నీరునింపుచు కాళ్ళపైబడి) జీవితేశ్వరా! మీరునాపై) కోపగించుట పిచ్చుకపై బ్రహ్మాస్త్రంబు ప్రయోగించు నట్లగు. శాంతభావమూనుడు.

బృహ—కాంతా! లెమ్ము. ఇంటిపనుల నెరవేర్ప బొమ్ము.

తార—తమయాజ్ఞను సారంబున వెళ్ళుదానను.

[తార నిష్క్రమించును.]

బృహ—[స్వగతము] కోపావేశంబున శాపం బొసంగితినేని భస్మీభూతులు గాకమానరు. అంతదూరము పోనేల మంచిమాటలచేత నే మందలించి చంద్రుని మరలించెద. [దిక్కులుపరికించి] చంద్రుడిక్కడికే వచ్చుచున్నట్లున్నది.

[చంద్రుడు—ప్రవేశము]

6 వ రంగము

బృహ—[చంద్రునింగాంచి] శిష్యా!

ఉ॥ బాలక! నీవు నాకడను ♦ భక్తి మెయిన్ పలుశాస్త్రవిద్యలున్
చాలగ నేర్చినాడవు గది ♦ సంతస వారధి దేల్చినావు నిన్
బోలగ నెవ్వరోపరిల ♦ పూజ్యుడ వౌదువు విక్రమంబునన్
మేలొనగూడు నీకెవయు ♦ మేలిమి శిష్యుని బొందబోనికన్.

నీతల్లిదండ్రులెంతటి దుఃఖంబున బొగలుచుండిరో, నీవు గనుపింపకయున్నచో జగమెల్లగన్పడనియట్లయని దలంతురు. గాన శీఘ్రంబు నీనగరంబునకి వేగుటనుచితంబు.

చంద్రు—గురువరా! ఆలాగే వెళ్ళివచ్చువాడను—

మ॥ చిరకాలంబుననుండి మీపదములన్ ♦ సేవించి సద్భక్తితో
కరమొప్పన్ సకలార్థతత్త్వములు మీ ♦ కారుణ్యతన్ నేర్చితిన్
గురులా మీదగు నాజ్ఞబొందుటకు నా ♦ కోర్కుల్ ఫలింపంగను
స్థిరబుద్ధిన్ కడు నాదరంబొసగి యా ♦ శీర్వాదమున్ జేయుమా.

బృహ—చిరాయుష్మంతుండవై సౌఖ్యంబున నుండుము పొమ్ము.

చంద్రు—[స్వగతము] పొమ్మను వాక్యమే గాని రమ్మనుమాట సెలవియ్యరైరి ఇష్టానుసారముగ మనంబున కెయ్యదియో సందియంబు బొడమె. [ప్రకాశముగా] గురువరా! వెళ్ళివచ్చెదను.

[నిష్క్రమింతురు.]

[తార — కీర్వాణి — ప్రవేశము]

7 వ రంగము.

తార — నెచ్చెలి చిరకాలంబునుండియు చంద్రునియందు నాకుగల ఎక్కువ మక్కువలు నీవెఱింగినవేగదా యాపాపపు దైవంబు మాయిరువ్వర కెడబాపె నేనెట్లోర్చియుందు. సత్వరంబున నీవతం డెచ్చోటనుండునో యచ్చటికేగి నాడెందమానందంబు సేయుము.

కీర — అమ్మా! ఆచంద్రునితో నేమి చెప్పమనెదవు.

తార — ప్రియసఖీ! నామాటలుగా నిట్లనుము.

సీ॥ నిను బాసినది మొదల్ ౹ నిదురకంటికిరాదు
ఆహారమరుచియై ౹ నట్టులుండు
పానీయములపైని ౹ భ్రాంతిగల్గునుగాని
త్రావంగవిషతుల్య ౹ తనువహించు
విలసన్మణీహార ౹ ములిపైని కూర్మియు
ధరియింప భారమా ౹ వరశుభాంగ!
పూలసెజ్జనుబాడ ౹ బుద్ధిపుట్టునుగాని
విరులగాంచిన ముండ్ల ౹ విధముదోచు
తే॥ గీ॥ కారణంబేమియని నాదు ౹ కాంతుడడుగ
చిగురుబోడిని వీడిసీ ౹ వగుపడమికి

వెతల బొగలుచు మానస వివశయగుచు
ననిశమును నీదుధ్యానంబు నందుసోలు

తే॥ గీ॥ పనులు గావించు వేళనీ పైనికూర్మి
గలుగుటన్ జేసి పనులెల్ల వలదటంచు
మాను పరులతో మాటాడ మనసు గల్గి
మాటలాడుచునుండి నీ మాటదలచు.

సఖీ! ఇవియేగాకనింకను నీశక్తిచాతుర్యసామర్థ్యంబుల నిందునిడెందంబునాయందు మరలునట్లొనర్చి, వాసని మనపురోద్యానవనంబునకు దోడ్కొనిరావలయు.

కీర—అమ్మా! పోయివచ్చెద. దిగులుపడవలదు —

(నిష్క్రమింతురు)

సంగీతశశాంకవిజయము.

చతుర్థాంకము.

(ఉద్యానవనము)

1-వ రంగము.

చంద్రుడు—కీరవాణి—ప్రవేశము.

చంద్రు—ఎవ్వరిదానవు. ఎచ్చోటనుండి యిచ్చటికేతెంచితివి మానవ సంచారగహితంబగు నివ్వనంబున కేలవచ్చితివి. ఎచ్చటి కేగుదానవు.—

కీర—చంద్రా! నన్ను నీవెరుంగవా? బృహస్పతులవారియొద్ద విద్య నభ్యసించు కాలమున తారయొద్దనన్ను జూచితివిగాదా. అచిర కాలములో మరపునకువచ్చెనా.

చంద్రు—ఔనౌను చూచియేయుంటిని. నీవచ్చటినుండిచ్చటి కేల వచ్చితివి.

తే॥ గీ॥ ఎంతయోకూర్మి నాపయి ♦ నెంచుతార
కుశలముగ నుండెనో జెప్పు ♦ కోరినన్ను
దలచునే యెప్పుడైనను ♦ కలువకంటి
అచ్చటివార్తలు దాచక ♦ యానతిమ్ము.

కీర — (స్వగతము) నేనెచ్చరించకపూర్వమే తానడుగుచుండె. ఇతఁ
డెంతయో కంతుబారికి జిక్కఁగాసినొందుచు తారా, తారా,
యని పరితపించుచున్నట్టు గన్పట్టెడి నామనస్సంకల్పం బీడేఱె.
(ప్రకాశముగా) శశాంకా ! తారకు నీయందుఁగల ప్రేమ యింత
యని జెప్పుట కలవిగాకున్నది. ఆమెచేష్ట లనేకంబులు గన్ప
ట్టెతి.—

చ॥ కనులకునిద్రచేకురదు ♦ కంజవిరోధి ! నినుఁ వరించియే
పనులను ముట్టదాయె నిను ♦ బాసితొలంగిననాటనుండియుఁ
మనమునకల్వరించునొక ♦ మాటయునాడదు తోడివారితోఁ
నినుగని వేగఁదోట్కొనుచు ♦ నచ్చెలిరమ్మని దెల్పె నెమ్మితోఁ.

చంద్రా ! ఇంకొక్కరహస్యంబుగలదు.—

తే॥ గీ॥ ఊరిచెంగటనున్నట్టి ♦ యుపవనంబు
నందు విహరించ డెందమా ♦ నందమొందఁ
గాన నచ్చటికీరాత్రి ♦ కేని రమ్మ
టంచు జెప్పంగబంపె నా ♦ చంచలాక్షి.

చంద్రు — ఉద్యానవనమునకు నన్ను రమ్మనెనా ! ఆలాగె వచ్చెదఁ
వెళ్ళుము.

కీర — నిశ్చయముగా వచ్చెదవని బాసచేయుము.

చంద్రు — నిక్కముగా వచ్చెదను. (బాసచేయును.)

చతుర్థాంకము.

కీర—వెళ్లుదానను—మరచిపోకుము—సత్వరమునరమ్ము.

[నిష్క్రమింతురు]

[ఉద్యానవనము]

2-వ రంగము

చంద్రుడు—తార—ప్రవేశము.

చంద్రు—ప్రియసఖీ! కీరవాణిఁబంపితివి. అంతకుపూర్వమే రావలయునను ప్రయత్నముతో నున్నాడను.

తార—మనోహరా! నీవు యింటినుండి వెడలిపోయినది మొదలు నిద్రాన్నపానాదులుమాని నీవాంఛచే కృశించియున్నదానను. మనముచ్చటనుండిన మనోరథంబు లీడేరవు. సురగురుండోర్చువాడు కాడు. గావున నీపురంబునకు నన్నుఁదోడ్కొని పోవుట యుచితంబు.

చంద్రు—కాంతా! నిన్ను నానగరంబునకు గొనివెళ్ళిన గురుండెంత యాగ్రహంబునొందునో? ఎంతవంత నొందునోగదా—

తార—నీడెందంబున సందియంబు నొందవలదు సత్వరంబున బోవుదము.

చంద్రు—ఎవ్వరైనా చూచుచుండిరా-(అని దిక్కులు చూచుచు వెళ్ళుచుందురు.)

ప్రతిష్టానపురంబుచు జేరి) సఖీ! యియ్యదియే మానగరంబు.

ఈసౌధంబునందు సౌఖ్యంబున నుందుదము—
(నిష్క్రమింతురు)

(బృహస్పతి—ప్రవేశము)

3 వ రంగము.

బృహ — [తనలో] నేను స్నానసంధ్యాది కృత్యములు నెరవేర్చుకొని వచ్చునంతలో నింటిలో తారకనుపింపదయ్యె. ఎచ్చటకైనా వెళ్ళియుండెనేమొ. కొంతసేపు చూచెదను [దివ్యదృష్టిని పరికించి] ఔరా! ఎంతమోసము!! ఎంతమోసము!! ఓరిచంద్రా నీకండకావరం బెంత జేసినదిరా—

తే॥ గీ॥ అత్రిమౌనికి గారాబు ♦ పుత్రుడవని
విద్యగరపిన నాకిట్టి ♦ వెలయుననియు
కన్నపుత్రుని భంగినిన్ ♦ గారమొప్ప
సాకినందులకిదిమేలు ♦ సల్పితీవు.

బృహ— ఓరిదురాత్మా! కృతఘ్నా! ఎంత దుశ్చేష్టలాచరించి తివిరా! తారను నీపురంబునకుఁ దోడ్కొని పోయితివి. ఇఁకముందు పడుపాట్లు నీకే అనుభవమౌను. సురేంద్రునితోఁ జెప్పి నిన్ను శిక్షింపఁజేయుదు—

[నిష్క్రమించును.]

సంగీత శశాంకవిజయము.

పంచమాంకము.

[స్థలము—ఇంద్రుని సభాస్థలము]

[ఇంద్రుఁడు—ప్రవేశము]

1 వ రంగము.

ఇంద్రు—దిక్పాలకులారా! మీమీయధికారంబులు నిర్విఘ్నముగా నెరవేరుచుండెనా?

దిక్పా—మహేంద్రా! నెరవేర్చుచుంటిమి.

ఇంద్రు—[దిక్కులుపరికించి] గురువర్యులగు బృహస్పతులవారిటకు దీనవదనముతో నెందులకు వచ్చుచున్నవారలో తెలియదు. [ఎదురుగాజని]

[బృహస్పతి—ప్రవేశము.]

ఇంద్రు—గురువరా! నమస్కారములు. తమరీయాసనంబుపై నధిష్టింపుడు.

బృహ—సుఖీభవ. సుఖీభవ.

దిక్పా—గురువర్యా! సాష్టాంగ వందనములు.

బృహ—"సుఖినోభవన్తున.

ఇంద్రు. — గురువరా! —

తే. గీ॥ దీనవదనుండవై యిట్లు ♦ తీవ్రగతిని
రాగతంబేమి దెల్పుమో ♦ యోగివర్య
మీకునపకృతి సేయును ♦ మేశునైన
శిక్షసేయుదు మీపాద ♦ సాక్షిగాను.

మహాత్మా! మీ డెందంబునగల్గుకొందలంబు పొందియుంబు లేక బయల్పరచుడు. నావాగ్దత్తంబు నెరవేర్చెద. దాచవలదు—

బృహ—ఏమని దెల్పుదు సురేంద్రా! పరిభవులతోఁ జెప్పుకొనుట ప్రజలకు విధాయకమే గాన వివశదపరతును.

కం॥ గురుపత్ని యని దలంచక
పరసతి చంద్రుండు నాఁడు ♦ సతియగు తారన్
పరగున గొంపోయియు తన
పురమందిరమున నివాస ♦ ముగనొనరించెన్.

గావున నేనేమి సేయువాఁడను—.

ఇంద్రు—[తనలో] ఏమేమి! చంద్రుడింతటి దుశ్చేష్టలాచరించెను. ఓరి తులువా! స్వర్గాధీశ్వరుని నన్నైనా మాటక యిమ్మహాత్మునకెంతయెగ్గు గావించితివిరా. [ప్రకాశముగా] గురువరా! చింతింపవలదు. నేనాతని వంచించి మీసతినొప్పగించెద. నన్నాతండేమి సేయనోపు.—

ఉ॥ ఇంతటిఘోరకృత్యమున ♦ కియ్యకొనెన్ విధుఁడెంతవాఁడు ర
వ్వంతనెరూపుమాపెదను ♦ వంతదొరంగు గురూత్తమార్య నే
నెంతటివార్త వింటి నిపు ♦ డేమియొనర్చినవానిపట్లనా
వంతయు కిల్బిషంబు మన ♦ వల్లనుగల్గదు వేయునేటికిన్

[దిక్పాలకులఁగాంచి] దిక్పాలులారా! మన గురుసతిని దొంగలించుకొనిపోయిన దుర్మార్గుని ప్రాణంబులతో బ్రతుక నిచ్చుట భావ్యంబుగాదు. మనమందర మాచంద్రునిపై మున్ముంగా దండువెడలి యాతనిజయించి గురునకు సతి నియ్యవలయు—

నైరుతి— వాసవా! గోటఁజీల్చెడు దానికి గొడ్డలితో పనియేల. తొలు దొల్తనే క్రౌర్యభావంబుఁబూనుట మంచిది కాదు. ఆనిశాచరుం డలతివిక్రముండని తలంచితివి కాబోలు అతనికి.—

చ॥ కమలజుఁడిచ్చెగాండివము ♦ గాగలయక్షయబాణపంక్తులన్
విమలమనస్కుఁడౌచు పృథి ♦ వీస్థలిగల్గు నృపాలకోటిచే
సమరమునందు గెల్చి కడు ♦ సత్క్రతులందుచునుండె నాతనిన్
సమయఁగ జేయనెవ్వరిల ♦ జాలరుముందుగ సంధిమేలగున్.

ఇంద్రు— మీరన్నట్లు దూతనంపించెదము. సామదానభేదంబులవినక నక్కు మిగిలిన దండోపాయంబున సాధింతము. (ప్రక్కకుచూచి) భటాగ్రేసరా!

భటు— రాజా! సెలవు.

ఇంద్రు— నా యాజ్ఞానుసారంబునసీవు.

చ॥ హిమకరుపాలికేగి కడు ♦ హీనముసౌ పనిజేయవాసవుం
డమరవరుల్ మనంబులను ♦ నాగ్రహవృత్తిజనించి నన్ను మీ
సముఖముజేరి తారనిటు ♦ చయ్యనదెచ్చి సురేంద్రమంత్రికిక్
క్రమమునసిచ్చి మ్రొక్కి తన ♦ కల్మషమెల్లను బాపుకొమ్మనున్.

ఇదినామాటగా జెప్పుము. సంధికొడంబడునట్లు గావింపుము లేదేని తరువాతపని యాలోచించెదము పోయిరమ్ము.—

భటు— తమ యాజ్ఞానుసారంబున బోయివచ్చెద.

[అందరు నిష్క్రమింతురు]

2-వ రంగము.

చంద్రుడు—కూర్చొనియుండగా, భటుడు—ప్రవేశము.

భటు— ఓ రాజేంద్రా! నేనింద్రునిదూతను. వారలు మీతో నీలాగున జెప్పుమనిరి —

తే॥ గీ॥ గురునిసతియగు తారను ♦ గొనిసీవు
పురమునందున కాపుర ♦ ముంచితివట
అమరపతితోడగప్పతి ♦ యానతిచ్చి
మిగుల దుఃఖాబ్ధిమగ్నుడై ♦ బొగలుచుండ.

ఇంద్రుడు వానికి దుఃఖోపశమనంబు గావించి రోషగంభీరభాషణుండైనన్ను మీవద్దకనిచె గావున.

తే॥ గీ॥ పెక్కుమాటలుబల్కకో ♦ చుక్కలదొర
తారనటు వేగగొనివచ్చి ♦ గారవమున
దేవమంత్రికినియ్య సం ♦ భావనీయు
డాచు దీవించికంపు దీ ♦ ర్ఘాయువుగను.

చంద్రు — బృహస్పతి యాశీర్వచన మటుంచుము. ఇందునకేల కోపంబు రావలయు. నేనతనితో జయింపలేననియా ?

శా॥ ఏమేమీ ! సురరాజు కోపమునసీ ♦ కేమేమొ బోధించియా
భామారత్నము నిమ్మటంచు బలుకన్ ♦ భావ్యంబె తానెంతయో
కామాంధత్వముతో నహల్యవిటులన్ ♦ గాంచగాలేదో నా
సామార్థ్యంబు నెరుంగ కిట్లుబలుకన్ ♦ శౌర్యంబె అవ్వానికిన్.

తమతప్పు తామెరుంగక పరులతప్పులు బారపెట్టుట సమంజసమా.

తే॥ గీ॥ ఎంతభయపెట్టినను ముని ♦ కాంత నియ్య
ననుచు దెల్పు మునీంద్రుతో ♦ నందరు విన
వలసివచ్చినపతిని న ♦ వ్వలకుదో[illegible]య
పాపహేతువు దుష్కీర్తి ♦ భాజనంబు.

కం॥ తనమీద కూర్మిలేకయు
చనవింతయు లేనిమాని ♦ పతినెటులైనన్
మునుగొనిభోగింపడె తా
ననుమానములేక కోడి ♦ మైం దెరుగరే.

ఏదిఎట్లైననుగానిమ్ము—నేనెవ్వరిని లక్ష్యపెట్టువాడనుగాను.

తే॥ గీ॥ పాకశాసను డేనియు ♦ పద్మనాభు
డేనియును చంద్రశేఖరు ♦ డైని దిక్ప
తులును మార్కొన్నబోరిగొందు ♦ కలువకంఠి
నియ్యడనిదెల్పు ముమ్మాటి ♦ కింద్రుతోడ.

భటు—అయ్యా! చంద్రా! కయ్యము బెంచుకొనుట మంచిదికాదు. సంధికోడంబడుడు. నామాటలు వినుడు.

చంద్రు—సంధికోడంబడక సమరంబున కోడంబడెదనని జెప్పుము.

భటు—నిశాపతీ! మీరిద్దరు సమానబలసంపన్నులరు మీకాహవం బేల. సంధికోడంబడుడు.

చంద్రు—నీసామవాక్యంబులు నామూలంగట్టిపెట్టు. నేనాడినమాట లెల్లనుదాచక యింద్రునితోఁ దెల్పుము.

భటు - మహాత్మా! నాపై నాగ్రహ మొందులకు. అలాగేవెళ్ళి చెప్పవాడను.

[నిష్క్రమింతురు]

3-వ రంగము.

[ఇంద్రుడు—దిక్పాలకులు, కూర్చొనియుండగా]

భటుడు—ప్రవేశము.

భటు—సురేంద్రా! దిక్పాలులారా! తమయాజ్ఞానుసారంబున నేనా చంద్రునికడకేగి సంధివచనంబు లనేకంబు వాక్రుచ్చితి. అందుల

కాతడు కోపంబున నిట్టులనె.

తే॥ గీ॥ అమరనాయకునీతి వ ♦ ర్తనములన్ని
యెరుగుదును చెల్లవపనిలేదు ♦ త్వరితమరుగు
సంధికొడబడి గప్పతి ♦ సతినినియ్య
పిరికిపందనెయుని సల్పి ♦ తరుణినిత్తు.

వెయ్యేల, నాతండు సంధిజేసికొనఁడు. తమపై దోషారోప
ణంబులగు వాక్యంబు లనేకంబులుబల్కి గౌతము నింటిపైకి
కోడియై బోవువేళ యీనీతివర్తనంబు తెలుంగఁడు కాబోలు
ననుచూ—

తే॥ గీ॥ పరసతియటంచు దెలిసియు ♦ మరువి కేళి
గూడఁజ్జముఖవుడా వేళ ♦ కూడదనుచు
మానినేపరులయెడ నీతి ♦ మార్గములను
చెప్పువానికి నింతటి ♦ చైవులేల.

ఇంకా దుర్భాషణంబు లనేకంబులాడెఁ. సంధి జేసికొనఁడు.
రణంబునగాని రమణినియ్యఁడతండు. కాన సమరప్రయత్నంబు
గావింపుదము.

ఇంద్రు—నను కోడియనుచుండెగా ! నా చరణాయుధ కౌశలంబును
రణరంగంబున జూచునుగాక. అతనికోర్కెయే నెరవేర్చెద.—

తే॥ గీ॥ అమరనాయకులారమీ ♦ రతని పౌరు
షంబులగు భాషణంబులు ♦ సాహసంబు

జూనివను నిందగావించు ♦ వాని పలుకు-
లన్నివింటిరే సమరస ♦ న్నద్దులగుదు.

ఇంద్రు — దేవదూతా! ఐరావతంబును సత్వరంబున నిటకు దోడ్కొని రమ్ము. దిక్పాలులారా! సర్వసేనాసమేతంబుగా విచ్చేయుడు. ప్రతిష్ఠానపురంబున కేగవలయు—

దిక్పా — అలాగే వచ్చువారము.

[అందరు నిష్క్రమింతురు]

[నారదుడు — ప్రవేశము]

4 వ రంగము॥

నార — [తనలో] ఆహా! నేటికిగదా నామనోరథంబీడేరె నేను కలహభోజనుడను సార్థకనాముడను. కలహమున్న నాకన్నోదకంబులతో పనియే లేదు. ఇరువురకు కలహము పెట్టి చూచుట నాకెంతయో సంతోషదాయకము. ఇప్పుడు చంద్రునకు నింద్రాది దేవతలకు సమరంబు జరుగుచున్నది. ఈసమయంబున సురాసురులకు పోరాటంబు కల్పింపవలయు సత్వరంబున దైత్యగురుడగు శుక్రునికడ కేగి చంద్రునకు దానవులను సహాయ్యంబుగా బంపునట్లు జేసెద.

[శుక్రుడు — నారదుడు — ప్రవేశము]

నార — దైత్యగురువరా వందనములు.

శుక్ర — సుఖీభవ! దేవగురువరా! ఈయాసనంబు నధిష్ఠింపుడు.

నార — అయ్యా! నావిన్నపం బాలకింపుడు —

ఆ॥ వె॥ అమరగురునియొద్ద ♦ నఖిలశాస్త్రంబులు
చదువుకొనెడి వేళ ♦ సరసిజారి
మీఁదమోహ మొదవి ♦ మెలత నాతెనిగూడి
విధుని మందిరమున ♦ విడిదిసేసె.

తే॥ గీ॥ మిగులఁ వంతను గీష్పతి ♦ పొగలుచుండి
తాను జేసెడిదేమియు ♦ గాన లేక
మఘవుకడ కేగి చెప్పిన ♦ మంచి దనుచు
కినుక రెట్టించి సురసంఘ ♦ మనికిదొడరె.

ఇంద్రుఁడెల్ల నిర్జరులను గూర్చుకొని వచ్చి సుధాంశునితోరణం బొనర్చుగావున తోయజారికి నీవుతోడై జయం బొనగూర్ప వలయు.

శుక్ర — ఏమేమి! ఇంద్రుఁడు చంద్రునితోరణంబుసేయ జూనెనా! గురుండు లజ్జలేక సురేంద్రునితో నేల చెప్పవలయు. నాతండే లకినుక వహింపవలయు కానిమ్ము. నేనా చంద్రునికి సాహాయ్యం బొనర్చెద. నాతండు భయ మొందనేల.

చం॥ కనుగొన శిష్యసంతతికి ♦ ఖ్యాతివహించెను కైరవాప్తుడున్
కినుకనుబూని ఇంద్రుఁడల ♦ కిన్నరులాదిగ దేవసంఘమాల్
మునుకొని ముట్టడించినను ♦ ముష్పాక యింతయుగల్గనిత్తునే
మునివర నామహాత్యముఁ బ్ర♦మోదముతో డనుగాంచుమత్తరిన్

శుక్రి— నేనాచంద్రునకు నాశిష్యులగు దైత్యసంఘంబుల సహాయము. బు బంపుదు. మీరేగుడు

[నిష్క్రమింతురు]

[వృషపర్వుడు, శంబరుడు—ప్రవేశము]

5 వ రంగము.

వృష— అమాత్యవరా! దైత్యులకు నిర్జరులకెల్లప్పుడు అన్యోన్యవైర మేకదా. మనకన్ననో దైవబలంబు తక్కువయగుటచే ముప్పు వాటిల్లు చున్నయది.

శంబ— ముప్పునకేమిగాని మన యధికారము నిరంకుశముగా జెల్లు చుండెనుగదా.

వృష— అమరులు మిక్కిలి యుక్తిపరులు.

శంబ— ఏమి యుక్తి పురంబులువదలి వనంబులకేగుటయా.

వృష— వనంబులకేగుట యొకరి సహాయంబపేక్షించి జయంబు గొను టకు.

శంబ— స్వపరాక్రమంబు లేమిచేగదా పరసహాయంబు గోరుట—

వృష— ఔను! దానికి వారికి శక్తి లేమి యే కారణము. (ప్రక్కకుదిరిగి అదుగో! మనగురువర్యులిచ్చట కేతెంచుచుండె వారికెదురేగి దోడ్కొని వచ్చెదము—

[నిష్క్రమింతురు]

[శుక్రునితో ఋషపర్వుడు, శంబరుడు—ప్రవేశము]

6 వ రంగము.

శుక్రు—దైత్యేంద్రా! నేనొక కార్యార్థినై నీయొద్దకేతెంచితి.

ఋష—గురువరా! ఎందులకు ఏమిపని.

శుక్రు—నారదుండొక్క-యెడ నాతురతతో నాకడకరుదెంచి.

తే॥ గీ॥ అబ్జవైరికి ఇంద్రున ♦ కధికమైన
సంగరము జెల్లుగావున ♦ శక్తికొలది
నీదు శిష్యుల రుషపర్వ ♦ డాదిగల్గు
వారలను బంపుమిందుని ♦ వాంఛదీర

నారదునిమాట చెల్లించుట మంచిది అనియునుగాక మనవార లకు అమరులకు ఎప్పుడు నెడతెగని పగయేగదా. ఇందుమూల కమున నైన పగసాధించుకొనుట కర్తవ్యము.

రుషి—ఇదియేనా! నాకుమాత్రము తెలియదా! వారుగావించిన కప టకృత్యములు తొల్లి.

సీ॥ శంకరుండలతిగా ♦ సంగరనిపుణులౌ
త్రిపురాసురుల బల్మి ♦ ద్రుంపలేదె
పాకశాసనుడంత ♦ ప్రధన విక్రముడైన
వృత్రునాహవమున ♦ చంపలేదె
కృష్ణుండు దర్పప్ర ♦ మృష్టులౌనరము రా
సురులనుబరిమార్చ ♦ మరియలేదె

ఖలుఁడు వామనుఁడల ♦ బలిచేత దానంబు
గొని రసాతలమున ♦ కనుపలేదె.

తే॥ గీ॥ నిరపరాధుల దైత్యుల ♦ నిర్జరాళి
మ్రిందజేసిరిగద కడు ♦ మదముచేత
అట్టి తులువల నెల్లర ♦ నాహవమున
పొంకమడగించి వచ్చెద ♦ పొలుపు మీఱ.

మీ యాశీర్వాదబలమున మనపగతులగు సురలను బరిమార్చి వచ్చెదను.

శుక్రు—మీబోటిశిష్యులుగల నాబోటిగురుని కెట్టి దుర్ఘట కార్యమైనను కొనసాగక మానునా.

వృష—శంబరా! మనసైన్యంబెల్ల యుద్ధంబున కాయత్తంబు జేయుము.

శంబ—తమ యాజానుసారంబున గావించువాడను.

[అందరు నిష్క్రమింతురు]

7-వ రంగము.

[చంద్రుడు—శుక్రుడు—ప్రవేశము.

చంద్రు—[శుక్రున కెదురుగా వచ్చి] భార్గవా వందనము.

శుక్రు—జయంబౌగాక. శశాంకా—

తే॥ గీ॥ ఆహవంబింద్రునకు నీకు ♦ జౌనటంచు
నారదుడు నాకడకువచ్చి ♦ నళినవైరి

కేని సాహాయ్యమొనరింపు ♦ మాననీయ
యనుచు జెప్పంగవచ్చి త ♦ త్యాదరమున.

చంద్రు— శిష్యులయెడ గురువర్యుల కింతటిప్రేమయుండ అంతే వాసులకు శ్రేయస్కరంబౌనుగదా! సమరయత్నంబొనర్పుట కేగుదము రండు.

[ఇరువురు నిష్క్రమింతురు]

సంగీతశశాంకవిజయము.

షష్ఠాంకము.

1-వ రంగము.

ఇంద్రుడు—దిక్పాలకులు—చంద్రుడు—సైన్యము—ప్రవేశము.

ఇంద్రు—శశాంకా!

తే॥ గీ॥ సామవచనంబులనుగురు ♦ సతినినియ్య
మనుచు దూతనుబంపిన ♦ చానటివోచు
మిగుల దుర్భాషలాడుచు ♦ మిన్నుకన్ను
దెలియకుండుట నిందించి ♦ బలికితివట.

తే॥ గీ॥ సమరమొనరింతువో గెల్వ ♦ జాలననుచు
తారనిత్తువో తెలియక ♦ తప్పటంచు
గురుని బ్రతిమాలుకొనియెదో ♦ కుముదమిత్ర
వేయుమాటలికేటికి ♦ వేగ దెల్పు.

చంద్రు—బెదరించినమాత్రమున భయమొందువాడను కాను. సురగురుం డొక్కరుడే వచ్చి నాసతి నియ్యమన్నచో నేనేమనువాడనో. సతినే యిచ్చువాడనేమో నీవీసురసంఘంబెల్ల వెంటనిడుకొనివచ్చి కయ్యంబునకుఁ గాలుదువ్వ కయ్యంబున కియ్య

గొనక పారిపోవ పిరికివాడనా? సమరాంతమునగా గురుసతిని
నిచ్చువాడనుకాను.

ఇంద్రు— గురుద్రోహి! సమరాంతమున నిచ్చువాడవా? నీమాటలకు బద్ధులమై యుండువారమా. నీరూపుమాపి ఇప్పుడే గురునకు పతినొప్పగించువారము. రణంబున పారిపోక నిలువుము.

చంద్రు— జయాపజయములులు దైవాధీనంబులు. రూపుమాపుటలు సున్న. కలహమునకుముందు వదరుట మంచిదికాదు.

ఇంద్రు— వదరుటనా యదియా! ఛీ దురాత్మా! దురితభరంబని నెంచక గురుసతిని మోసగించి నీపురమునకు గొనిపోయితివి.

చంద్రు— మాటిమాటికి దురాత్మా గురుద్రోహియని కూయుచుంటివి. గురుద్రోహి, దురాత్ముడ నేనుకాదు. నీవుగూడా గురుద్రోహివే.

తే. గీ గౌతముని పత్నిఁ గోఁకున్నె ♦ ఘనతవీడి
గొనుచు కొక్కొరోకోయని ♦ కూసికోడి
రూపమెత్తంగలేదయా ♦ పాపచిత్త
పరులయెడ నీతులనుబల్కు ♦ భావ్యమొక్కొ.

తమతప్పు తామెరంగక పరులతప్పులు పారబెట్టు మీవంటి వారి పరాక్రమంబె నెరుంగనివాడనుకాను.

క॥ అదలించిబల్కునంతనె
బెదరుచు గురుపతినినియ్య ♦ బేలనె నీవీ.

కదనముననిలచి మాఱ్కొను
మదికింపొదగూర్తు ♦ నీదుమద మడగింతున్.

ఇంద్రు—ఓహో ! ఎంతప్రగల్భము లాడెదవురా ! నామదమడగించు వాడవు నీవేనా ? ఈ యాగ్నేయాస్త్రంబును గాచుకొమ్ము.

చంద్రు—ఇంద్రా ! నీయాగ్నేయాస్త్రమునకు వారుణాస్త్రం జేయువాడను.

ఇంద్రు—చంద్రా ! పిన్నతనంపుచెయ్వులని తెల్పినచో, కయ్యంబు మానువాడను.

చంద్రు—నేను పిన్నవాడవగుట నిజమేకాని, నీవు పెద్దవాడవయ్యు నేల దుశ్చేష్ట లొనరించవలె? నాకు బుద్ధిగరపెదవా? కయ్యం బొనర్పుము.

ఇంద్రు—మితిమీరి దుర్భాషలాడుట తగదు. నాగాస్త్రంబు ప్రయోగించితి ధైర్యమూనుము. (అస్త్రము వేయును)

చంద్రు—నిజమాడిన నిష్ఠూరంబు సహజమేగదా? నీయస్త్రంబునకు ప్రతిఘాతంబుగ, గరుడాస్త్రంబును ప్రయోగించితి పారిపోక నిలువుము. (అస్త్రము వేయుచు)

ఇంద్రు—అస్త్రంబునకు ప్రత్యస్త్రం బేయుచుంటివి. ఇప్పుడు వజ్రాయుధంబు ప్రయోగించితి. నీబ్రతుకు తెరగు వెదకుకొనుము. (ప్రయోగించును.)

చంద్రు— తీక్ష్ణనారాచంబులను సమంత్రపూర్వకంబుగ గాండీవంబున ప్రయోగించితి. ఇకనీచేతనైన శౌర్యమును జూపుము. (ఈ బాణము అతివేగముగవచ్చి వజ్రాయుధమును లెరిమివైచి ఇంద్రుని మూర్ఛితునిగ జేసెను.)

బృహ—(ఖిన్నవదనుడై) ఓ మృత్యుంజయా! నీవి ట్లూరకుండ తగునా నా మొరాలకింపవా!

తే॥ గీ॥ సమరమొనరించు ఇంద్రుని ♦ శక్తిగాంచి
చోద్యమొందుచు నిలువంగ ♦ సూరధర్మ
మగునె చంద్రునినోడించి ♦ మగువనిమ్ము
ఆర్తరక్షణపర్వేశ ♦ యఘవినాశ.

[శంకరుడు ప్రత్యక్షమగును.]

శంక—గురువరా భీతిల్లకని లేదు! నేనాతనితో బోరొనర్చి నీనాతిని నీకొసంగెద. సంతోషంబున నుండుము (చంద్రునివైపున కభిముఖుండై) ఓరిచంద్రా! ఎంతవాడవైతివిరా!

చం॥ నిలునిలుమోరి రాత్రిచర ♦ నేటికిగాంచితి నీప్రతాపమున్
కలసురసంఘమంతటికి ♦ గణ్యునినింద్రుని గెల్చితీవు ని
శ్చలమతిశౌర్యవంతుడగు ♦ సారసమిత్రుని నోడజేసితో
చలము బలంబు సాహసము ♦ చయ్యన నాకయిజూపు మేపునన్

క॥ గురుభామినియని దలపక
దురితభయంబనుచు మదిని ♦ దోచక గొని నీ

పురముఁ గాపురముంచగ
పరువా, నివెరుగవటర ♦ ప్రాయమహీనా.

తే॥ గీ॥ నీమ మేనల్లుఁడిటువలె ♦ నేర్పుజూప
కంటిమంటల కాహుతి ♦ గానొనర్చి
యున్నవాఁడను దెలియవో ♦ యన్ననీవు
తద్విధంబౌను నిలువుము ♦ తడవికేల.

చంద్రి—శంకరా! పెద్దవాఁడనయ్యును తొలుదొల్తనే ప్రగల్భములాడు చున్నవాఁడవు. కందర్పుని జయించితినని బల్కితివి. ఏల జయించినాఁడవు.

తే॥ గీ॥ ఆర్యపై మోహమగ్గల ♦ మాటగాదె
భవదీనాస్త దేహార్థ ♦ భాగమిచ్చి
లొంగియుండుట యెవ్వరె ♦ రుంగరంచు
గొప్ప చెప్పుచునున్నాఁడ ♦ విప్పుడిచట.

తే॥ గీ॥ గగనమున వాసముండెను ♦ సుగుణమణిని
నిర్మలాత్మను గంగను ♦ నెమ్మితోడ
వలచితెచ్చి జటాజూట ♦ ములనునిలిపి
యున్నవాఁడవు నీచైవు ♦ లెన్నదరమె.

నిజదోషంబులుగప్పిబుచ్చి పరదోషంబుల బయటబెట్టెడి మీబోటివారలు నేమనవచ్చు. భయంపడువాఁడను కాను. కయ్యం

బున కియ్యకొంటి. ఆగ్నేయాస్త్రం జేసితి. నిలువుము

[అని విడుచును.]

శంక—నీయాగ్నేయాస్త్రంబు నా ఫాలలోచనంబున నైక్యమొందె నేమి చేయువాడవు

చంద్రు—నాగాస్త్రంజేసితి కాచికొమ్ము

(అని వేయును.)

శంక—నీనాగాస్త్రంబు నా భూషణంబులలో నొక్క భూషణంబయ్యె ఇక నాలోచించుకొనుము.

చంద్రు—వారుణాస్త్రంబు ప్రయోగించితి. తొలగక నిలువుము.

(ప్రయోగించును.)

శంక—భయమొందువాడనుగానని వారుణాస్త్రంజేసితివి. నీయస్త్రంబునాతలనుండు జహ్నువిరిగలసె ఇక నేమి జేసెదవు.

చంద్రు—(విచారముతో నిలుచును.

శంక—నిశాకరా! పాశుపతాస్త్రంజేయువాడను. పారిపోక నిలువుము.

చంద్రు—(గంభీరముగ) మహేశ్వరా! పాశుపతాస్త్రంజేయువాడనని బెదరించినంత మాత్రమున భయమొంది గురుసతినిచ్చి తొలంగువాడనుగాను. ప్రచండగాండీవంబున సమంత్రపూర్వకముగ బ్రహ్మశిరోనామకాస్త్రంబును ప్రయోగించితి. బ్రతుగు తెరగు వెతకుకొనుము.

[అని ప్రయోగించును.]

(శంకరుడు పాశుపతంబును ప్రయోగించును ఈరెండ
స్త్రములును లోకములను కాల్చివేయుచుండును.)

(దేవతలు — తెరలో కలకలము.)

దేవ, ఋషు—(దేవతలు, ఋషులు బ్రహ్మకడ్డకువెళ్ళి పాదములపైబడి)
మహాదేవా! బ్రహ్మదేవా! చంద్రశంకరుల శస్త్రాస్త్రంబుల
తీక్షణంబునకు మేమీ వర్ణింపగ నిల్వజాలము. త్రిలోకంబులు
నిర్మూలంబులగు పునఃసృష్టి గావింపవలసివచ్చును. గావున
నిరువురను శాంతచిత్తులనుగావించి మమ్ము రక్షింపుము!
రక్షింపుము!

బ్రహ్మ— దేవతలారా! మునీంద్రులారా! భయమునొందకుడు. నే
నచ్చటకేగి వారిరువురిరణంబును మాన్పించెద.
(బ్రహ్మ, బృహస్పతి, శంకరుడు, చంద్రుడు—ప్రవేశము)

బ్రహ్మ—మహేశ్వరా!

ఉ॥ తామసమూనగాదగునె ♦ దైత్యవిభంజనయో మహేశ్వరా
తామసపారి పిన్నయయి ♦ తప్పొసరించిన నైపగాదగున్
ఈమహి మీమహత్వమును ♦ నెన్నగశక్యమె మా దు బోంట్లకున్
వామదచర్మచేల కరు: ♦ శాందమునొందుము చంద్రునందునన్.

తే. గీ. జయమహాదేవజగదీశ ♦ జయగిరీశ
జయవిరూపాక్ష సురపక్ష ♦ జయసుదీక్ష

జయకలుషభంగ భస్మాంగ ♦ జయకృపాంగ
జయపరాత్పరగౌరీశ ♦ జయమహేశ.

ఓ శంకరా! నాప్రార్థన లంగీకరించి చంద్రునిపై కృపార

సంబు వెదజల్లుచు శాంతచిత్తుండవుగమ్ము. నీ పాశుపతాస్త్రం
బుపసంహారింపుము.

శంక—పితామహా! అలాగే గావించితి.

బ్రహ్మ—చంద్రా! పిన్నవాడవయ్యు నిమ్మహాసీయునితో నింతచలంబు
బూనతగునా. నీయస్త్రం బుపసంహారంబు గావింపుము.

చంద్రు—మీ యాజ్ఞానుసారంబున నస్త్రంబాలాగే గావించితి. (అని
పాదములపై బడును.)

బ్రహ్మ—బాలకా! మనంబున వగవకుము. లెమ్ము (అని లేవ
దీయును.)

చంద్రు—మహేశ్వరా! వందనములు. (కాళ్లపైఁ బడును.)

శంక—శశాంకా! లెమ్ము భయంబు నొందకుము. (లేవదీయును.)

ఉ॥ విక్రమశాలికిన్ రణము ♦ వీరవరేణ్యునితోడనొప్పు నా
శక్రసురావళిన్ గెలిచి ♦ సారసమిత్రునిబోరి దోలితౌ
చక్రిసురాసురుల్ సమర ♦ సాహసులెల్లను నాదుముందటన్
విక్రమమింతజూపకయు ♦ వేగపలాయనులౌదు రెప్పుడున్.

పరాక్రమవంతుండనగు నాముందునిలచి ధైర్యంబున రణం
బొనర్చితివి గాన నీధైర్యస్థైర్యంబులకు మెచ్చితి.

బ్రహ్మ—నిశాపతీ! నీవిక్రమంబునకే నెంతయో సంతోషించితి గావున.—

తే॥ గీ॥ గురుసతిని గురునకిచ్చుట ♦ పరమశుభము
గలుగు గావున నేనింత ♦ గాను జెప్ప.
వచ్చితిని నాదునాజ్ఞను ♦ వలదటంచు
జేయుమనఘాత్మ దురితముల్ ♦ బాయుటకును.

శంక—చంద్రా! విధాతృని యభిమతమే నాయభిమతము. గాన నా సతిని గురున కిచ్చివేయుము.—

చంద్రు—(తారను తీసుకొని గురునివద్దకువచ్చి) గురువరా! తమసతిని తమ కొసంగితి తప్పు క్షమింపుడు. (అని మ్రొక్కును)

బృహ—దురాత్మా! చంద్రా! ఎంతదుష్కార్యమొనర్చితివి. పరసతి కూటమి పాపహేతువని తెలియక, మదోన్మత్తుడవై గావించినందులకు తేజోవిహీనుండవై అపకీర్తి కాలవాలమై పలుశ్రమ లొందగలవు.

[తారవైపునకుదిరిగి] దుశ్శీలా! కన్నుమిన్నెరుగక సాక్షి వారిలోనగు బాటూలనిదలంచక, పాపహేతువని పాటింపక, పరపురుషసాంగత్య మొనరించినందులకు పరమాందుమోహవిహీనవై నరకకూపమున కడు కష్టము నొందగలవు.

తార—[తనలో] దైవమా! చంద్రునిపై భ్రాంతికల్పించి మాటలు గొల్పనేల? ఇహపరంబులకు వెలియైయపయశస్సున కాలవాల

నైతి. నిన్న ననేల? నాకండకావరం బింత జేసె. కర్మానుభవం బనుభవించి తీరవలయు. [ప్రకాశముగా] జీవితేశ్వరా! వెళ్లు దము.

[తార, బృహస్పతి నిష్క్రమింతురు.]

బ్రహ్మ— చంద్రా! సత్యలోకంబున కేగివచ్చెద.

శంక—కుముదబాంధవా! సుఖంబున నుండుము నేను గాత- కైలాసంబున కేగివచ్చెద.—

చంద్రు—[తనలో] గురుపత్న్యభిలాష మహాఘము. తప్పదు. అనుభవించితీరవలయు. నాకన్నను సౌందర్యంబున పరాక్రమంబున మిన్నయగువార లెవ్వరు లేరని నుప్పొంగుచున్న పొంగు గ్రుంగ జేసెగదా! సాటివారిలో తలవంపులయ్యెనుగదా! అపకీర్తి కాలవాలమైతిని. తేజోవిహీనుండనైతినిగదా. అన్నియు స్వయంకృతాపరాధము. బ్రతికి యిన్ని యిక్కట్లుబడుటకన్న చచ్చి సౌఖ్య మొందుటమేలు. జ్ఞానాభివృద్ధి గలవాడనైతి.

భరతవాక్యము

తే॥ గీ॥ పరసతులనెల్ల తల్లుల ♦ భాతిగాంచి
పరపురుషులెల్ల దండ్రుల ♦ భాతిగాంచి
వరలు వనితలు ♦ పురుషు లి ♦ వ్వసుధయందు
చిరతరైశ్వర్య సుఖమోక్ష ♦ సిద్ధిజెంద్రు.

గద్య:—

ఇది శ్రీసీతారామచంద్ర కృపాపాత్ర శనగలవంశ పవిత్రసుందరరామార్య పున్నమాంబికా సత్పుత్ర సకలసుకవిజనమిత్ర సహజపాండిత్య గోపాలకృష్ణకవి ప్రణీతంబైన శశాంకవిజయమను డ్రామా సర్గంబును

సంపూర్ణము.

అనుబంధములు.

అనుబంధము. 1.

ఫీలు—రూపక తాళం.

1 వెంటవత్తు ప్రాణనాథ, జంటబాసియుండజాల।
ఇంటిలోనెనొంటరిగ, నుంటిన మదికేమిదోచదు ॥వెంట॥

2 ప్రొద్దుబోవదేమిచేతు। వద్దనెవరితోభాషింతు।
ఇద్దరమేగుదము క్రతువు। కొద్దకు వేడుకబొడమె ॥వెంట॥

అనుబంధము 2

1 వారిజారి నిన్నుగాంచి। నలవునిలుప లేరపొంచి ।
మారుడేయువిరు శరముల। బారికి తాళగజాలర।
భావజు కేళిన్ దేల్చర ॥వారి॥

2 మనసుకరగి మాటలాడు। మౌనమదిమేలవీడు।
నను బోలినసుందరవతు। లను వెదకిన గాంచవుసుమ।
అనుమానంబది మానుమ ॥వారి॥

అనుబంధము 3.

1 ఈవనముశృంగారమేరికి। వర్ణనసేయ
వర్ణనసేయ వశమౌనెగన్గొన। కన్నులకింపైనదీ
కాంతతార మెంతయో ॥ఈవ॥

2 నింబంబీర చూతకేత। కదంబవృక్షముల్।
అంబరంబున కంటుచున్నవీ పారుజాతముల్ ॥ఈవన॥

అనుబంధము 4

1 పొదరింటిమాటున । పొలతిడాగెదవేల ।
మదనుడదనుగని । వదలె పూబాణములు ॥పొద॥
2 చెంతనిలచినాతో । సుంత్రైన భాషింపవు ।
పంతమదేల నీపై శాంతి గల్గివచ్చితి ॥పొద॥
సుదతివాకన్న మిన్న । సుందరాకారులతో ।
గదిసి కంతుని కేళి । ముదమందజాల వజల ॥పొద॥

అనుబంధము 5.

1 తార—ఏమనిబల్కెదవురచంద్రా । సద్గుణాసాంద్రా ।
కామించిన వనితనిట్లు । కానిమాటలన తగునె ।
కాముకులమనంబుపైకి । గన్పట్టునుగుట్టుగాను ॥ఏమని॥

2 చంద్ర—ఒంటరిగరాతగవు పోవమ్మ । యుద్యానవనమున ।
ఇంటనుండతగదనినే । నుంటినొంటరిగనిచ్చట
ఇంటనుండుపనులుమాని। తుంటరిమాటలుబల్కకు॥ఒ॥

అనుబంధము 6,

1 ఇంతటిమోసము జరుగునటంచని । స్వాంతమునసుదలవ ।
ఇంతిని చంద్రుని । యింటనునచినే । నింద్రుని
యధ్వరమునకు బోయితిని ॥ఇం॥
2 ఇనువురిలో ముందెవ్వరిపనికి । సరి యుం బాల్పడి లో ।

హరువు హీనమని । పరిశీలింపక దురితంబున
కొడిగట్టిరీతులువలు ॥౩౦॥

అనుబంధము 7.

నాపైకోపమదేల । నాథ నాపైప్రేమ । జూపవలయునేగాని ।
తాపసవరమీద । శాపదావాగ్నికి । నోపగల్గుదునే నే ।
పాపమెఱుగ నైతి ॥నాపై॥

అనుబంధము 8.

1 రమణిరో రావె పోవుదమీవేళ । జాగు, బాగు, గాదు చేయగ
సమయమును వీక్షించివచ్చితి।సత్వరము ప్రతిష్ఠానపురికి ॥రమ॥
2 గురువరేణ్యులిచ్చుటకు రాకమునుపే। వార, జేరు, దురు,
ఋణముకు । సురగురుండిటకరుదెంచిన । జరుగనేరదు
మన ప్రయత్నము ॥ రమ॥

అనుబంధము 9.

1 ఏమని దెల్పుదు వాసవానీతో ।
ఏమిచేయుదు నా కేమియుదోచదు ॥ఏమని॥
2 వద్దికతోనా । యొద్దచదువుకొని ।
హద్దు మీరిచంద్రు । డాచరించిన చెవు ॥ఏమని॥

అనుబంధము 10

ఎంతసుగుణశాలి । ఇంద్రుడెంత ధైర్యశాలి।
వ[illegible] దేవగురున । కెంతయో ధైర్యంబుజెప్పెనట॥ఎం

2 దూషించెదనన్ను । స్తోరుషభాషణంబులాడెదన్ను ।
భూషించిరటంచు దలచి । పొంగుచునుమురచెనేము ॥ఎంత

అనుబంధము 11.

1 బాలగోపబాలవాపై । జాలిలేద యంతో వేడెద।
మేలువాడవనుచుమదిని । చాలనమ్మితి।
వాలుగు కన్నులజూడవు । వాలినిగూల్చిన ప్రౌఢవు।
నీలశరీరుడవీవు । నిగమాధారుడవీవు ॥బాల॥

2 కరిమొరవిని సత్వరమున । చరుగుదెంచి మకరిదునిమి।
కరిరాజును । ధన్యుజేసి గాచినవాడ॥
పరిపరివిధములవేడితి । పరదైవంబులవీడితి।
కరుణకుపాత్రుసైతి । మురహారనీవే సద్గతి ॥బాల॥

అనుబంధము 12.

మంగళహారతి

1. నీరజనాభగైకొను । నివ్వాళియొసగెదము ॥నీర॥
2. సనకసనందనాది । సన్మౌనిబృందవందిత ॥నీర॥
3. సంగధీర గరుడతు । రంగాశివధరుర్భంగ ॥నీర॥

మంగళంమహాత్.

శ్రీ సత్యనారాయణ ప్రెస్, రాజమండ్రి